


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 26 జులై 2025 పేజీలు 06


అంటువ్యాధులు, విషజ్వరాల వ్యాప్తి పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ- శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్కు అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పంచాయతీ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, జిల్లా పరిషత్ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం అయినందున భారీ వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంటు వ్యాధులు, విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా, డయేరియా, టైఫాయిడ్ ప్రజలకుండా చర్యలు చేపట్టాలని, దోమలు వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలని, గ్రామపంచాయతీలలో బైలార్వల్ స్ప్రే, బయోటెక్స్ స్ప్రే చేయడంతో పాటు వారానికి ఒకసారి ఫాగింగ్ చేయాలని తెలిపారు. వైరల్ జ్వరాలు అధికంగా ఉండే మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధులు రాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు.మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా పైప్లైన్ల లీకేజీలను తక్షణమే పరిష్కరించి నీరు కలుషితంగా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఓ.హెచ్. ఎస్. ఆర్. ట్యాంకులను నెలలో 3 సార్లు ఖచ్చితంగా శుభ్రపరచాలని తెలిపారు. వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని ఆగస్టు 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని, నాటిన ప్రతి మొక్కను పరిరక్షించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ( మిగితా...2లో )

భారీ వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా

## ముందస్తు చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి శ్రీధర్, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, మిషన్ భగీరథ, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య పనులు, మురుగు కాలువలు శుభ్రత, రహదారులపై మురికి నీటి నిల్వల తొలగింపు, దోమల వృద్ధిని నియంత్రించేందుకు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి ప్రక్రియ తక్షణమే చేపట్టాలని తెలిపారు. త్రాగునీటి వనరులలో బ్లీచింగ్ పౌడర్ వేయాలని, సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, ఇతర విషద్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాలు నిర్వహించాలని, మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా తెగిపోయిన రహదారులు, కల్వర్టులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి రహదారులను పునరుద్ధరించాలని, జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే 2 నెలలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. (మిగితా..2లో)

మండలంలో

## కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**కాసిపేట జూలై 25, సూర్య మేజర్ న్యూస్**

హాస్పిటల్ మండలంలో గురువారం కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మిక పర్యటన చేశారు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పలు పాఠశాలలను తనిఖీ చేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలించి చుట్టూ ఉన్న పరిశ్రమలను శుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల



పైన తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను పేషంట్లకు అందించి చికిత్స గురించి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి చర్చించారు అనంతరం పాఠశాలల తనిఖీలో భాగంగా మధ్యాహ్నం భోజనం పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఉపాధ్యాయుల హాజరు వివరాలను తెలుసుకున్నారు రేగుల గూడెం లో ఓపెన్ వెల్ కనిపించడంతో దానికి మరమ్మతులు చేపట్టి చుట్టూ ఫెన్సింగ్ తో లోపలికి ఎవరూ రాకుండా పైన కప్పు వేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్ ఆశ్రమ పాఠశాల ప్రత్యేక అధికారి మైనార్టీ వెల్ఫేర్ అధికారి రాజేశ్వరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ మండల పంచాయతీ అధికారి షేక్ సబ్జార్ అలీ గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి

## ప్రభుత్వం పథకాలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జన్నారం, జూలై 25, సూర్య మేజర్ న్యూస్ :**

అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జన్నారం మండల కేంద్రంలో గల జ్యోతి గార్డెన్స్ లో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి రేషన్ కార్డ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేరిక కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీసేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో అర్హులైన లబ్దిదారులకు 2 విడతలలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని తెలిపారు. అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్.ఐ., తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 18 వేల వరకు రేషన్ కార్డుల దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని,రేషన్‌కార్డు కలిగిన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జన్నారం మండలంలో 1847 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 722 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. (మిగితా..2లో )

వనమహోత్సవంలో

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

భావితరాలకు సహజసిద్ధమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వైద్య విద్యార్థులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత కొరకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి పరిరక్షించాలని, వన మహోత్సవం కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని అన్నారు. ఆసుపత్రి ఆవరణలో గల కాళీ స్థలంలో ఫలాలు అందించే మొక్కలు, పూల మొక్కలు నాటాలని తెలిపారు. ( మిగితా...2లో )

# భారీ వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**

**మొదటి పేజీ తరువాయి..**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల మీడియా కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, పంచాయితీ రాజ్, మిషన్ భగీరథ, పంచాయతీ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గత 2 రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి జిల్లాలోని చింతల మానేపల్లి



మండలంలో రహదారి తెగిపోగా 20 లక్షల రూపాయల వ్యయంతో సత్వరమే మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామని, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని తెలిపారు. దోమల వృద్ధి నియంత్రణలో భాగంగా ఆయిల్ బాల్స్, ఫాగింగ్ యంత్రాల ద్వారా చర్యలు చేపడుతున్నామని, గ్రామాలలో విష జ్వరాలు రాకుండా వైద్య సిబ్బందితో గ్రామాలలో శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా రాబోవు 2 నెలలు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి లక్ష్మీనారాయణ, పంచాయతీరాజ్ ఈ.ఈ.కృష్ణ,మిషన్ భగీరథ ఈ.ఈ.సిద్ధిఖి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

గ్రామమంతా ఏకమై

## శబరిమాత వేడుకై

**తలమడుగు జులై 25 సూర్య మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో శ్రావణమాసం ప్రారంభమైన సందర్భంగా శ్రీ సద్గురు శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమాన్ని శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్



జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్నలు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ గ్రామస్తులంతా ఏకమై ఈ నెలరోజులపాటు అఖండ జ్యోతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేయడం అనేది ఎంతో అభినందించేదగ్గ విషయమని ఈ కాలంలో గ్రామమంతా ఒక్కటిగా పనులన్నీ వదులుకొని భక్తిశ్రద్ధలతో నెల రోజులపాటు ఈ అఖండ జ్యోతి కార్యక్రమాలు చేయడం వల్ల గ్రామానికి ఆ ప్రజలకు ఈ శబరీ మాతమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా లభిస్తూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, కిరణ్ కుమార్, కేదారేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గంగన్న, అభిరామ్ రెడ్డి, గంగాధర్, రవికాంత్ యాదవ్, రమకాంత్ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.





---

అంటువ్యాధులు, విషజ్వరాల వ్యాప్తి పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**మొదటి పేజీ తరువాయి...**

పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులతో వార్డుల వారిగా బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు కృషి చేయాలని తెలిపారు. 2 నెలలు జిల్లా యంత్రాంగం చాలా అప్రమత్తంగా ఉండాలని, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని గ్రామాలలో అన్ని అందుబాటులో ఉండాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్షణమే సంప్రదించాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు




సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలను అధికారుల సమస్వయంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజా రక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### వనమహోత్సవంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**మొదటి పేజీ తరువాయి...**

అనంతరం ఆసిఫాబాద్ పట్టణంలోని ఉర్దూ మాధ్యమ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ అధికారులతో కలిసి సందర్శించి తరగతి గదులు, ఉపాధ్యాయులు అందిస్తున్న బోధన, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య బోధన, రుచికరమైన భోజనం, విద్యార్థుల ఆరోగ్యం అంశాలపై తనిఖీలు నిర్వహించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు పారిశుద్ధ్య పనులు ప్రతిరోజు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలలో అదనపు తరగతి గదులు, శుద్ధమైన త్రాగునీరు, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి పలు సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. ప్రవీణ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, ఇన్చార్జి విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, వైద్య, నర్సింగ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.




---

## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం పథకాలు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందని అర్హులైన లబ్ధిదారులు పూర్తి వివరాలతో ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక రేషన్ కార్డు నుండి ఒక విద్యుత్ కనెక్షన్ కు మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ సిలిండర్ పథకంలో ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలను సమన్వయం చేసుకుంటూ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈసారి జిల్లాలో 10వ తరగతిలో 97 శాతం ఫలితాలు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

### ఎన్నో యేండ్ల కల కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరింది

**- ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో 10



సంవత్సరాల నుండి రేషన్ కార్డ్ లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని, వారు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డును అర్హులైన వారందరికీ పంపిణీ చేసి వారి కళ నెరవేరేలా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. జన్నారం మండలంలో 1847 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసామని అన్నారు. మండలంలో దాదాపు 700కు పైగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇల్లు రాని వారు, అర్హులైన వారందరికీ రెండవ విడత ఇల్లు అందజేస్తామని అన్నారు. రేషన్ కార్డ్ రాని వారు అధైర్యపడవద్దని ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. పశువులను, మేదరులను అడవిలోకి వెళితే, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక విషయంలో ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మండలంలో 1847 రేషన్ కార్డులు, 65 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు గౌడ కులస్తులకు కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ప్యాక్స్ చైర్మన్ అల్లం రవి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీఖాన్, మేకల మాణిక్యం, గుర్రం మోహన్ రెడ్డి, మచ్చ శంకరయ్య, ఎండి రియాజోద్దీన్, ముత్యం సతీష్, సోహైల్ షా, అజ్మత్ ఖాన్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల కొరకు ఉచిత ఫిజియోథెరపీ సేవలు ప్రారంభం -మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్

**కాగజ్నగర్ ,జూలై 25 , సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండల విద్యా వనరుల కేంద్రంలోని భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల కొరకు ఉచిత ఫిజియోథెరపీ సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చినట్లు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. ఈ ఉచిత



ఫిజియోథెరపీ సేవలు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఫిజియోథెరపిస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల కొరకు ప్రతి గురువారము, శుక్రవారము రెండు రోజులు అందుబాటులో ఉంటాయని మండలంలోని 0 నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన దివ్యాంగ విద్యార్థులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, భవిత కేంద్రము కోఆర్డినేటర్లు సతీష్, స్వరూప, పాల్గొన్నారు.

## సోన్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

సోన్, జూలై 25 సూర్య మేజర్ న్యూస్: సోన్ మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా అరుగుల పోశెట్టి, అధ్యక్షులుగా కొండ రవి, ప్రధాన



కార్యదర్శిగా కొప్పుల రాజేందర్, కోశాధికారిగా కూన శ్రీనివాస్, సభ్యులుగా దేవుల జయరాజ్, బొండ భోజన్నలు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## కృష్ణ కాలనీలో కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ

**శ్రీరాంపూర్, జూలై 25, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ లోని కృష్ణ కాలనీ గౌరీసుత గణేష్ మండలి ఆవరణంలో 3, 4వ వార్డులకు సంబంధించిన 114 కొత్త తెల్ల రేషన్ కార్డులు (రేషన్‌షాప్ నెంబర్ 9) లబ్ధిదారులకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు పంపిణి చేయడం



జరిగినది. ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నస్పూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నూకల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ సురిమిళ్ళ



వేణు, మంచిర్యాల జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఆడపు శ్యామల, 4వ వార్డు మాజీ కౌన్సిలర్ బెడ్డికి లక్ష్మి, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి నాసర్, 3వ వార్డ్ ఇంచార్జ్ చిందం మల్లేష్, 3, 4వ వార్డుల ఆఫీసర్లు వెంకటరమణ రెడ్డి, సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎండి రహీం, పుల్ల ఎల్లయ్య, సృజన, సుజాత, కడారి మల్లయ్య, ఎండి రహీం పాషా, నరివిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎస్.ఐ. రాహుల్ గైక్వాడ్

**ఖానాపూర్ ,జూలై 25 సూర్య మేజర్ న్యూస్:** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను నీరు పోసి సంరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటితే గ్రామము పచ్చదనము తో కళకళ లాడుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయులు శేఖర్, శ్రీనివాస్, అంజయ్య ఉన్నారు.



## సాంకేతిక విజ్ఞానంపై అవగాహన సదస్సు

**లక్షెట్టిపేట, జూలై 25, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మండల న్యాయ సహాయ అధికారి, జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ కాసమల




ఆధ్వర్యంలో సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి వలన లాభనష్టాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సాయి కిరణ్ మాట్లాడుతూ.. సాంకేతికత వలన జరిగే లాభ నష్టాలపై కళాశాల విద్యార్థులకి అవగాహన కల్పించారు. విజ్ఞానాన్ని మంచికి, చదువుకు వినియోగించాలి కానీ చెడుకి వినియోగిస్తే కలిగే ఇబ్బందుల గురించి పలు ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి.సత్తన్న, జనరల్ సెక్రటరీ ఎస్. ప్రదీప్ కుమార్, ఏ జీ పి సత్యం, సీనియర్ న్యాయవాదులు కారుకూరి సురేందర్, అక్కల. శ్రీధర్, గడికొప్పుల. కిరణ్ కుమార్, న్యాయవాదులు నలినికాంత్, సుమన్ చక్రవర్తి, శివశంకర్, న్యాయ సహాయ సిబ్బంది ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సి ఆర్ టి నోటిఫికేషన్ మెరిట్ ప్రకారం ఇవ్వాలని ఐ టి డి పి ఓ కు వినతి పత్రం

**నేరడిగొండ ,జూలై 25 సూర్య మేజర్ న్యూస్**

సి ఆర్ టి నోటిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించాలని గిరిజన లంబాడి ల ఐక్యవేదిక అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మహేందర్ జాదవ్ అన్నారు. శుక్రవారం రోజున ఐటీడీఏ పీవో కలిసి సి ఆర్ టి



నోటిఫికేషన్ ఉద్యోగాలు మెరిట్ ప్రకారం ఇవ్వాలని పిఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్టు మెరిట్ ప్రకారం కాకుండా కులమత బేధాలు చూసి సిఆర్ టి ఉద్యోగాలు భర్తీ చేయవద్దని పిఓ ను కోరారు. గతంలో కూడా కుల మతాబేధాలు చూసి సి ఆర్ టి ఉద్యోగాలు ఇచ్చినట్టు సమాచారం తెలుసన్నారు. మెరిట్ ప్రకారం ఉన్నవాళ్లకి సి ఆర్ టి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అలా జరగకపోతే కమిషనర్ ఆఫీస్ ని ముట్టడి చేస్తామని తెలియజేశారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో బానోత్ రవీందర్, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రవీణ్ జాదవ్ ఉన్నారు.

## ఇచ్చోడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మికంగా తనిఖీ-జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**నేరడిగొండ ,జూలై 25. సూర్య మేజర్ న్యూస్ :**

ఇచ్చోడ మండల కేంద్రంలోని సహకార సంఘం కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. గోదాంలో ఉన్న యూరియా నిల్వలను అలాగే పాస్ యంత్రాన్ని,



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

సంఘానికి సంబంధించిన వివిధ రికార్డులను కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. రైతులకు యూరియా నిలువలు కనీసం నాలుగు రోజులకు సరి పడేవిధంగా ఉంచాలని అన్నారు. రైతు వ్యవసాయ పనులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సహకార సంఘం అధికారులకు సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు నోటీసు బోర్డుపై ఎరువుల ధరలు, వాటి విలువల వివరాలను బోర్డుపై స్పష్టంగా రాసి ఉంచాలని అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు జిల్లా పాలన సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు



గోదాములో యూరియాను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజార్షిషా

## సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలి

**నస్పూర్, జులై 25, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఫ్రైడే డ్రై డే లో భాగంగా, నస్పూర్ గ్రామంలో శుక్రవారం పాల్గొని సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామాలలో వైద్యులు, వైద్య



సిబ్బంది, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు, వారంలో రెండు రోజులపాటు మంగళవారము శుక్రవారం నిర్మించాలని ఆదేశించినారు. ఇందులో దోమలు గుడ్లు పెట్టకుండా, అవి పెరగకుండా, కుట్టకుండా చూసుకోవాలని, ఈ దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ చికెన్ గునియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రజలు జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ప్రతి ఇంటి చుట్టూ, నీరు నిలువ లేకుండా చేసుకోవాలని, అన్నారు. ఇంటి చుట్టుపక్కల ఉన్న ఇంటిలో ఉన్న, నీటి నిలువలను తీసివేయాలని, దీని ద్వారా దోమలను నిర్మూలించవచ్చని, అన్నారు. ప్రభుత్వపరంగా అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఎలాంటి భయాందోళనల కు గురి కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అనిత ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ ఎన్ వెంకటేష్ నస్పూర్ వైద్య ఆరోగ్య కేంద్ర అధికారి, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిన్నెదరి నుండి తిర్యాని వరకు 33 కె.వి ఇంటర్ లింకింగ్ లైన్ ప్రారంభం

**ఆసిఫాబాద్ ప్రతినిధి,(తిర్యాణి), సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం జిల్లా తిర్యాని మండలం గిన్నెదరి సబ్‌స్టేషన్ నుండి తిర్యాని సబ్‌స్టేషన్ వరకు 10.5 కిలోమీటర్ల పొడవు గల 33 కె.వి ఇంటర్ లింకింగ్ లైన్ ను సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఆర్ . శేష రావు ప్రారంభించారు. ఈ సందర్భాంగా వారు మాట్లాడుతూ ఈ ఇంటర్



లింకింగ్ ద్వారా రెబన్న, గోలేటి, తండూర్ ప్రాంతాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని అన్నారు . అదేవిధంగా గిన్నెదరి, ఆసిఫాబాద్ టౌన్, 132 కె.వి ఆసిఫాబాద్ సబ్‌స్టేషన్‌కు కూడా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా కల్పించడం జరిగిందని అన్నారు. భారీ వర్షాల సమయంలో, సాంకేతికంగా అంతరాయం ఏర్పడినప్పుడు అంతరాయాలు లేకుండా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించడానికి ఇంటర్ లింకింగ్ లైన్ లు ఉపయోగపడుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఇ/ఎంఆర్టి %ఉ% కన్‌స్ట్రక్షన్/ఆసిఫాబాద్, ఏడిఈ/కన్స్ట్రక్షన్, ఏడిఇ ఆసిఫాబాద్ రూరల్ ఏఈ ఆసిఫాబాద్, ఏఈ తిర్యాని ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**ఖానాపూర్, జూలై 25 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మొబైల్ వ్యాన్ లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. బోధన్ చారిటబుల్ ట్రస్ట్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు ఉదయం నుండి సాయంత్రం వరకు పరీక్షలు చేసి సమస్య కలిగిన వారిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, డాక్టర్ సన్నిత్ కుమార్,దివ్య, చారిటబుల్ ట్రస్టు ఇంచార్జి రఫీక్ లు పాల్గొన్నారు.



# రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలి

## - 23వ ఏరియా స్థాయి రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం

## - డిఎంఎస్ ఎన్ నాగేశ్వర రావు

**మందమర్రి, జులై 25, సూర్య మేజర్ న్యూస్.**

భూగర్భ గనులు, ఉపరితల గనులు, పలు శాఖలలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలని హైదరాబాద్ రీజియన్ సౌత్ సెంట్రల్ జోన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్ నాగేశ్వరరావు కోరారు. మందమర్రి ఏరియాలోని ఎల్లందు క్లబ్ లో శుక్రవారం నిర్వహించిన 23వ ఏరియా స్థాయి రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి రక్షణ సూత్రాలపై అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణతో పనిచేయించాలని సూచించారు. ఉపరితల, భూగర్భ గనుల్లో ప్రమాదాలు జరగకుండా నివారించడానికి కావాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిష్ణాతులైన ఉద్యోగులకు సునిశితమైన ప్రదేశాల్లో పనికి నియమించాలన్నారు. అనంతరం సింగరేణి డైరెక్టర్(పీ.పీ) కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో రక్షణ చర్యలపై యాజమాన్యం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యోగులు,




అధికారులు కలిసికట్టుగా రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నామన్నారు. జిఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా రక్షణపై ఉద్యోగులు, అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నామన్నారు. రక్షణ పై సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను ప్రతి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు వివరించినట్లు తెలిపారు. యూనియన్‌ల నాయకులు మాట్లాడుతూ గనుల్లో రక్షణ ఏర్పాట్లపై తీసుకుంటున్న చర్యలపై డీజీఎంఎస్ అధికారులకు వివరించారు. రక్షణ చర్యల్లో భాగంగా అధునాతన యంత్రాలు, నూతన సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. కార్మిక సంఘాల నాయకుల సూచనలపై అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు. గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగులు, అధికారుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్య క్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,

డిఎంఎస్(ఎలక్ట్రికల్) రాజ్ కుమార్, డివైడిఎంఎస్ (ఎలక్ట్రికల్) రాజీవ్ ఓం ప్రకాశ్ వర్మ, డివైడిఎంఎస్ (మెకానికల్) దిలీప్ కుమార్, డివై డిఎంఎస్ ( మైనింగ్ ) హైదరాబాద్ రీజియన్ ప్రేమ్ కుమార్, డిడిఎమ్ఎస్(ఎలక్ట్రికల్), కోమల్ చౌదరి, డివై డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మెకానికల్) అనికేత్ సింగ్, ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి, బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, జిఎం రెస్క్యూ శ్రీనివాస రెడ్డి, ఎస్ఓటు జిఎం విజయప్రసాద్, ఎస్కే గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్, రాంబాబు, సీఎంఓఏఐ అధికారులు, ప్రాజెక్ట్ అధికారులు, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలలోని యూనియన్ నాయకులు, గనుల మేనేజర్లు, వర్క్ ఇన్స్ పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులపట్ల అవగాహన కల్పించేందుకు ఫ్రైడే, డ్రైడే

### -మునిసిపల్ కమీషనర్ ఏలుపుల రాజేందర్

కాగజ్నగర్, జూలై 25, సూర్య మేజర్ న్యూస్:

దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రైడే,ఫ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాగజ్‌నగర్ మున్సిపల్ కమీషనర్ ఏలుపుల రాజేందర్ తెలిపారు. శుక్రవారం కాగజ్‌నగర్ మున్సిపల్ వార్డ్ నెంబర్ 18 లో ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. వార్డులలోని ఇండ్ల పరిసరాలను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళలో మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, వ్యాధులు ప్రభలకుండా స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మైనారిటీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**కాగజ్నగర్, జూలై 25, సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలంలోని బలగల గ్రామ సమీపంలో గల మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల 1 ను శుక్రవారం రోజు కాగజ్నగర్ ఎంపీడీవో కోట ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టిక పరిశీలించి, వంట సరుకులు, కూరగాయలు, వంటగది పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించడం జరిగింది. తరువాత నాణ్యతా ప్రమాణాలతో కూడిన నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణి జరుగుతున్నాయా లేదా అని ప్రిన్సిపాల్‌నిఅడిగి తెలుసుకోవడం జరిగింది. మంచి నీటి ఆర్ఓ ప్లాంట్ పనితీరు పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ సమయంలో ప్రిన్సిపాల్ రూమీఫాతిమా, ఏపీవో చంద్రశేఖర్, కార్యదర్శి హరీష్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.






## ఎరువు దుకాణాలపై ఆకస్మిక తనిఖీ

**లక్షెట్టిపేట, జూలై 25, సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని యూరియా కి సంబంధించి ఎరువుల దుకాణాలు, యూరియాను వాడేందుకు అవకాశం ఉన్న పరిశ్రమలను ఇతర అనుమానాస్పల ప్రదేశాలను మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరియు ఎరువుల నిల్వ పట్టిక ప్రతిరోజు అప్డేట్ చేయాల్సిందిగా ఫర్టిలైజర్ డీలర్లకు హెచ్చరించారు. తనిఖీలో తహసీల్దార్ దిలీప్, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ లు పాల్గొన్నారు.



## చెలరేగిపోతున్న సిలిండర్ దొంగలు

### -ఖానాపూర్ పట్టణంలో కలకలం రేపుతున్న వరుస దొంగతనాలు

**ఖానాపూర్ ,జూలై 25 ,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో వారం రోజుల వ్యవధిలో మూడు సిలిండర్లు దొంగతనానికి గురికావడం పట్టణంలో కలకలం రేపుతుంది. చెడు వ్యసనాలకు బానిసలై కొందరు ఈ వృత్తిని ఎంచుకున్నట్లు అర్థమవుతుంది. ఎవరు లేని ఇండ్లను, ఇంటికి దూరంగా ఉన్నటువంటి వంటగదులను టార్గెట్ చేసి సిలిండర్లను ఎత్తుకెళు న్నారు.అర్ధరాత్రి సమయంలో, అందరూ గాఢ నిద్రలో ఉన్నప్పుడు, గోడ దూకి వచ్చి సిలిండర్లను ఎత్తుకు వెళ్లినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ లో నివాసముంటున్న రమేష్, పల్లెర్ల ప్రసాద్, వాసవి టిఫిన్ సెంటర్ ల నుండి వారం రోజుల వ్యాధిలో మూడు సిలిండర్లను దొంగిలించినారు. సిలిండర్లు దొంగతనానికి గురైన విషయంను బాధితులు ఇంతవరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. గత సంవత్సరం ఉదయం 10 గంటల సమయంలో ప్రముఖ విలేఖరి ఇంటి తాళాలు పగలగొట్టి రెండు సిలిండర్లు ఎత్తుకు వెళ్ళినారు. అప్పుడు ఆ విలేకరి పోలీసులకు ఫిర్యాదు చేసినారు. పోలీసులు ఎంత ప్రయత్నించినా సిలిండర్ దొంగలు పట్టు పడలేదు. దొంగిలించిన సిలిండర్లను దొంగలు ఎక్కడికి తరలిస్తున్నారో దర్యాప్తు చేయాలని ప్రజలు పోలీసు వారిని కోరుతున్నారు. ఒకరి ఇంటిలో సిలిండర్ పోయిన రోజే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఉంటే మిగతా రెండు సిలిండర్లు పోయి ఉండేవి కాదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం

## ఆత్మహత్యలను అరికడుదాం

### -డాక్టర్ సాప పండరి

**నిర్మల్(కుబీర్ ),జూలై 25,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని పార్డి(బి)గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో మాట్లాడుతూ సిగరెట్, గంజాయి, గుట్కా, ఆల్కహాల్ వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, “”””యువత మత్తు పదార్థంతో జీవితం- చిత్తు చేసుకోవద్దని””””, ఈ వ్యసనాలతో గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, పాడైపోయి పలు అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని, కాదని మనకు ఏదైనా ప్రమాదం జరిగితే, తల్లిదండ్రులు తట్టుకోలేరని సమాజంలో కూడా వ్యసనాలపై మార్పు రావాలనే ఉద్దేశంతో,విద్యార్థులతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.”మత్తుకు యువత జీవితం-చిత్తు కావద్దు”అనే అంశంపై వ్యాసరచన , చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆర్గనైజేషన్ తరపున అందజేశారు. నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ సామాజిక సేవకులు లక్ష్మణరావు పటేల్ విద్యార్థులను ఉద్దేశించి కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, “”””తల్లిదండ్రుల మీద దయలేని పుట్టనేమి వాడు గిట్టనేమి”””అంటూ చక్కని పద్యాలతో విద్యార్థులకు హితవు పలికారు. కుబీర్ మండల వైస్ చైర్మన్ గాంధారి సాయినాథ్ విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మంచి స్నేహితులతో కలిసి ఉండాలని, పదవ తరగతిలో ఉత్తమ ఫలితం సాధించిన విద్యార్థికి 1116 రూపాయలు బహుమతిగా ఇస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ రవీందర్, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్,రాజేశ్వర్,పోశెట్టి,కవిత,ఎస్ జె డబ్ల్యు హెచ్ ఆర్ సి ప్రతినిధులకు ఘనంగా శాలువాలతో సన్మానించారు.




# పెంబి మండల కేంద్రం వీధి దీపాలు అమర్చండి

**పెంబి, జులై 25,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండల కేంద్రంలో వీధి దీపాలు లేక ప్రజలు రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్ అన్నారు.మండల కేంద్రంలో హై మాక్స్ లైట్స్ ను వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసినప్పటికి వాటికి మరమ్మత్తులు చేయక గత రెండు నెలలుగా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. 1 వ వార్డ్ లోని హై మాక్స్ లైట్ ను మరమ్మత్తుల కోసం తొలగించి 6 నెలలు గడిచిన ఇప్పటి వరకు తిరిగి ఏర్పాటు చేయక పోవడం పై కాలనీ వాసులు మండిపడుతున్నారు. ఇదే విషయం పై శుక్రవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపీవోకి వినతి పత్రం అందజేసి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు.లేని పక్షంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అంగ నర్సయ్య, ఎయ్య నాగరాజు, పుప్పాల రవి, రాజేందర్, రాజు, రాజ బాబు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలకు పిలుపు ఇవ్వండి

**మందమర్రి, జూలై 25, సూర్య మేజర్ న్యూస్.**

కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అన్ని కార్మిక యూనియన్ లు ఐక్య పోరాటాలకు పిలుపునివ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు డైరెక్టర్ (పా) వద్ద రెండు సార్లు, చైర్మన్ వద్ద ఒకసారి స్ట్రక్చర్ సమావేశాలు జరిగినా ఇప్పటికి సొంతింటి కల, అలవెన్సులపై ఆదాయపు పన్ను మాఫీ, క్యాడర్ స్కీముల మార్పు, మారుపేర్ల సవరణ వంటి దీర్ఘకాలిక అంశాలపై యాజమాన్యంతో మాట్లాడామని, కమిటీలు వేయడానికి ఒప్పుకున్నదని ఇప్పటికి చెప్పుకుంటున్న ఏఐటియుసి నాయకులు ఏ ఒక్క దానిపై కూడా ఒత్తిడి తెచ్చి కమిటీలు ఏర్పాటుచేసి సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని, బాటా బూట్లు ఇప్పించలేదని, ఇప్పటికి నాణ్యమైన పరికరాలు ఇప్పించలేకపోతున్నారని అంటుంటే ఏమి సమాధానం చెప్పాలో తెలియక ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించడం మానుకోవాలని, ఒకవేళ మీరు ఒత్తిడి తెచ్చినా యాజమాన్యం కమిటీలు వేయడానికి




ఒప్పుకోకపోతే కార్మిక సమస్యలు పరిష్కరించాలనే ఆశయం ఉంటే గుర్తింపు సంఘంగా అన్ని కార్మిక సంఘాలతో కలుపుకొని ఐక్య పోరాటాలకు ఏఐటీయూసీ పిలుపులు ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో గెలిచి ఒకటిన్నర సంవత్సరాలు అయినప్పటికీ మీరు మేనిఫెస్టోలో పెట్టిన అంశాలు పరిష్కరించడంలో కార్మికుల్లో విఫలమవుతున్నారని, ఇప్పటికైనా పలు దీర్ఘ కార్మిక సమస్యలపై అన్ని సంఘాలను కలుపుకొని పోరాటాలకు పిలుపునిస్తే తప్పకుండా మద్దతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దే సురేష్, దనిశెట్టి సురేష్, విద్యాసాగర్, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

---

### అక్రమ అరెస్టులతో

## రాష్ట్ర ప్రభుత్వము పోరాటాన్ని ఆపలేదు

### -యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్

**భైంసా టౌన్,జూలై 25,సూర్య మేజర్ న్యూస్**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిన్న యుఎస్ఎఫ్ఐ ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే 23 జిల్లాలో యుఎస్ఎఫ్ఐ




నాయకత్వాన్ని అర్ధరాత్రి ముందస్తుగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అలాగే సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన తెలంగాణ రాష్ట్రం నాయకత్వం పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ భైంసా మండలంలోని వశిష్ట జూనియర్ కళాశాలలో నిరసన చేయడం జరిగింది.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి నామత్కర్ నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ,డిఇఓ,పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తక్షణమే సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, మరియు ఇతర విద్యారంగ సమస్యల పరిష్కార డిమాండ్లతో ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపునిస్తే దానిని విఫలం చేయడానికి ముందస్తుగా అరెస్టు చేసిన నాయకత్వాన్ని విడుదల చేయాలి. పైన తెలిపిన డిమాండ్లను పరిష్కరించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిర్మల్ కమిటీ కోరుతుంది.ఈ కార్యక్రమంలో వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

---

### రిమ్మ ఆశ్రమ పాఠశాలను

## తహశీల్దార్ తుకారాం ఆకస్మిక తనిఖీలు

### - నాణ్యమైన విద్యతోపాటు మంచి పోషకాహారం అందించాలి

**సిరికొండ, సూర్య మేజర్ న్యూస్..**

మధ్యాహ్న భోజనం సక్రమంగా చేస్తున్నారా రుచిగా ఉందా అంటూ తహశీల్దార్ తుకారాం విద్యార్థులను ప్రశ్నించారు. మండలంలోని రీమ్మ



ప్రభుత్వం ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు .ఆ సమయంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుండగా తహశీల్దార్ వారి వద్ద కు వెళ్లి భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థులను ప్రశ్నించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు .అదేవిధంగా ఉపాధ్యాయులు సక్రమంగా వస్తున్నారా లేదా అడిగే తెలుసుకున్నారు. పాఠశాలలో పరిసరాలుతో పాటు తరగతి గదులను కలియుతిరిగి పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం తహశీల్దార్ తుకారాం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి పోషకాహారం అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని అన్నారు. వర్షా కాలంలో దృష్ట్యా వంట గది నీ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కూరగాయలు పప్పులను పురుగులు లేకుండా చూసి వంట చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

### అంతరిక్ష ప్రాజెక్టుల్లో

## మందమర్రి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

### - విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ ఎం రమేష్

**మందమర్రి, జులై 25, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి శ్రీ చైతన్య పాఠశాల చెందిన విద్యార్థులు అంతరిక్ష పరిశోధనలో తమ ప్రతిభతో మరోసారి చక్కని గుర్తింపు తెచ్చుకున్నారు.




నాసా అనుబంధ నేషనల్ స్పేస్ సొసైటీ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో భారతదేశం నుండి దాదాపు 30 వేల మంది విద్యార్థులు పాల్గొనగా మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన మొగిలి ఓంకారేశ్వరి, కొప్పుల ఆదిత్య, కన్నం కృషిక మల్యాల సాయి కీర్తన్ లు లెగాసి కాలనీ అనే ప్రాజెక్టు కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులు ప్రాజెక్టులను రూపొందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రిన్సిపల్ ఎం రమేష్ ప్రశంసిస్తూ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాజెక్టులు గుర్తింపు పొందే అవకాశం ఉందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సి బ్యాచ్ ఇన్చార్జి లావణ్య నాసా ఇంచార్జి అతిథి తదితరులు పాల్గొన్నారు.

---

### ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో పాల్గొన్న

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ (ఇచ్చోడ ), సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండలంలోని ముక్రా బి గ్రామం యం పి యూ పి ఎస్ పాఠశాలలో శుక్రవారం ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మంచి ఆరోగ్య అలవాట్ల పై అవగాహన



కల్పించారు.కార్యక్రమంలో ఆరోగ్య విద్యపై మొత్తం ఆరు ప్రధాన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు తాము తయారు చేసిన స్క్రిప్ట్ల ద్వారా నాటక రూపంలో ఆరోగ్య పరిరక్షణ, శుభ్రత, పోషకాహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం , అత్యవసర వైద్య సహాయం వంటి అంశాలపై విద్యార్థులకు, గ్రామస్తులకు చైతన్యం కలిగించారు.అంతేకాకుండా, విద్యార్థులు ప్రదర్శించిన (కార్డిపుల్మనరీ రెసుసైటేషన్) టెక్నిక్ డెమో ప్రాముఖ్యత, ఆకస్మికంగా గుండె ఆగిన వ్యక్తికి ప్రాథమిక చికిత్సగా ఉపయోగపడే ఈ టెక్నిక్ ను వైద్యాధికారులు నైపుణ్యంతో ప్రదర్శించారు.కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్న వయస్సులోనే ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుంది. విద్యార్థుల పాత్ర సమాజ అభివృద్ధికి ఎంతో ముఖ్యం. స్కూల్ స్థాయిలోనే ప్రాథమిక వైద్య నైపుణ్యాలను నేర్పించడం మంచి ఆరంభం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ జితెందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, జిల్లా విద్యాధికారి డివో శ్రీనివాస్ రెడ్డి ఎం ఆర్ ఓ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు.

---

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడిని సన్మానించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన – ముక్రా బి, నవేగాం గ్రామాల్లో కలెక్టర్ తనిఖీ ఇచ్చోడ మండలం ముక్ర బీ, నవేగామ్ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ను శుక్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.పేద ప్రజల గృహ కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం క్రింద నేడు జరుగుతున్న నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ప్రతి గృహ నిర్మాణం సమయపూర్వకంగా, స్థానిక వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా, నాణ్యతతో కొనసాగాలని అధికారులను ఆదేశించారు.ముక్రా బి , నవేగాం గ్రామాల్లో ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణంలో ఉన్న



ఇళ్లను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణంలో ఎదురవుతున్న సవాళ్లను, స్థానిక సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, సిమెంట్, ఇటుక వంటి నిర్మాణ సామగ్రి సరఫరాలో ఆలస్యం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా జిల్లాలోని లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందని, పనుల విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా లబ్ధిదారుల ఆశలు నెరవేరేలా అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలిఅని పేర్కొన్నారు లబ్ధిదారుడు కండిషన్ల కు అనుగుణంగా అనగా షార్ట్ కాలమ్స్ తో , సిమెంట్ ఇటుక తో ,400 ఫీట్స్ మించకుండా ఇందిరమ్మ ఇంటిని నిర్మిస్తున్నందున లబ్ధిదారుడు గవాంకార్ సువర్ణ ను కలెక్టర్ సన్మానించారు.కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ సలోని, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ అధికారులు, తదితరులు ఉన్నారు.

# జన్నారంలో బంద్ సక్సెస్

## - రిలే నిరాహార దీక్షను సందర్శించిన కలెక్టర్

**జన్నారం, జూలై 25, సూర్య మేజర్ న్యూస్ :** కవ్వాల్ అభయారణ్యంలో భారీ వాహనాలను అనుమతించాలని గత పది రోజులుగా మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమాచారి, అజ్మీర బద్రీ నాయక్ లు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మంచి స్పందన లభించింది. అన్ని వర్గాల ప్రజలు ఈ రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపి దీక్షలో కూర్చుంటున్నారు. శుక్రవారం రోజుతో రిలే నిరాహార దీక్ష పదవ రోజుకు చేరుకుంది. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన జిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్ కార్యక్రమాన్ని ముగించుకుని మంచిర్యాల వెళుతుండగా గమనించిన దీక్ష శిబిరాన్ని కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు. ఇక్కడి పరిస్థితులు ఏంటని భూమా చారి, బద్రీ నాయక్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అటవీ అధికారులు భారీ వాహనాలను కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోకి అనుమతించక పోవడంతో మండల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అనేకసార్లు ప్రజాప్రతినిధులకు, అటవీ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని, దీంతో ఈ రిలే దీక్ష నిర్వహించడం చేపట్టిందని తెలిపారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంలో అటవీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కారమయ్యే విధంగా చూస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ దీక్ష శిబిరం వద్ద ఆగడంతో పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏమి జరుగుతుందోననే ఆలోచనతో లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, జన్నారం, దండేపల్లి ఎస్సైలు గొల్లపల్లి అనూష, తహిషోద్దీన్, పోలీసులు అక్కడికి చేరుకున్నారు.

# శివాలయంలో దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

**జన్నారం, జూలై 25, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండల కేంద్రంలో గల శ్రీ కంకలమ్మ కేతేశ్వర స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 24 రాత్రి గుడిలోని వస్తువులు చిందరవందర చేసి హుండీలోని అందాద 300 రూపాయలు దొంగిలించారని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపగా జరిగిన దొంగతనాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ కేసును నాలుగు బృందాలుగా ఏర్పడి, దొంగను 3 గంటలలో పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి గాంధీనగర్ కు చెందిన కొండపల్లి అశోక్ అని తేలడంతో నాలుగు బృందాలుగా ఏర్పడి ఆ దొంగను పట్టుకోవడం జరిగిందని అనూష తెలిపారు. రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి భాస్కర్ ఉత్తర్వుల మేరకు మంచిర్యాల ఏసిపి ప్రకాష్ ఆదేశాల మేరకు లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, ఎస్సై అనూష, హెడ్ కానిస్టేబుల్ తుకారం, కానిస్టేబుళ్లు సురేష్, సంతోష్, శ్రీనివాస్ లు చేదించడంతో పై అధికారులు అభినందించారు.

## ఫొటో, వీడియోగ్రాఫర్ల ఎన్నికల్లో ఖానాపూర్ వాసుల హవా

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :** నిర్మల్ జిల్లా ఫొటో మరియు వీడియోగ్రాఫర్ సంక్షేమ సంఘం ఎన్నికలు బుధవారం రోజున దివ్య గార్డెన్స్ లో నిర్వహించడం జరిగినది. ఇట్టి ఎన్నికలో జిల్లాలో పని చేస్తున్న ఫోటో మరియు గ్రాఫర్ లు పాల్గొన్నారు. ఈ ఎన్నికలలో ఖానాపూర్ మండలం తర్లపాడ్ గ్రామానికి చెందిన పెద్ది నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షుడుగా, గోసంపల్లె గ్రామానికి చెందిన ఇసారపు నవీన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక కావడం జరిగింది . అదే విధంగా ముఖ్య సలహాదారులుగా ఖానాపూర్‌కు చెందిన ఎలిగేటి మల్లేశ్, బొంగోని సురేష్ గౌడ్ లకు కూడా చోటు దక్కడం జరిగింది. ఖానాపూర్ నుండి 90 మంది ఫోటోగ్రాఫర్లు ఈ సమవేశానికి హాజరు అయ్యారు అని మండల అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అనంతరం నర్సయ్య, నవీన్ మాట్లాడుతూ ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు . జిల్లా సంఘములో ఖానాపూర్ నుండి 4 గురికి ప్రాతినిథ్యం దొరకడం వల్ల మండలం లోని ఫోటోగ్రాఫర్లుతమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ , ప్రధానకార్యదర్శి లడేరవి , కోశాధికారి బీమిడి మాధవరెడ్డి , జిల్లా మాజీ అధ్యక్షులు అయిట్ల ప్రవీణ్ , జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి ,మాజీ కోశాధికారి మోరే రమేష్ పటేల్ , ఆయా మండలాల ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బాపులే పాఠశాల తనిఖీ చేసిన తహసిల్దార్

**బేల, జూలై 25: సూర్య మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఆరోగ్యం పట్ల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని బేల తహసిల్దార్ రఘునాథ్ రావ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలను తనిఖీ చేశారు. వంట గదులను, పరిసరాలను పరిశీలించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అధ్యాపకుల సూచించారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన ర్యాలీ

**కడెం,జూలై 25, సూర్య మేజర్ న్యూస్ :**

వర్షాకాలం నేపథ్యంలో కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తప్పక పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కడెం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకుమార్ సూచించారు. డ్రైడే, ఫ్రైడేలో భాగంగా శుక్రవారం కడెం మండల అధికారులతో కలిసి కడెంలో డెంగ్యూ వ్యాధి నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ దోమల వృద్ధి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, ఎంపీఓ కవిరాజ్ మండల వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## - ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

**కాసిపేట, జులై 25, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిర్వహించే దశలవారీ పోరాటంలో భాగంగా కాసిపేట్ మండల తహసీల్దార్ భోజన్న ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పిఆర్సి ని ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ డీఏ లను వెంటనే చెల్లించాలని, సిపిఎస్‌ను రద్దుచేసి,ఓపిఎస్‌ను అమలు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ, వారి వారి సొంత జిల్లాలకు పంపించాలని,2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని,ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జిఓ 25ను సవరించాలని,సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్,పార్ట్ టైం ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను,ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ,నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ2,3,9,10లను రద్దు చేసి జిఒ 11,12ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని,ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని,గురుకుల టైం టేబుల్ సవరించాలని,కెజిబివి,మోడల్‌స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని,కేజిబివి,యుఆర్ఎస్,సమగ్రశిక్ష,కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని,మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్‌జిఓ జోక్యాన్ని నివరించాలని,అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూఎస్పిసి జిల్లా నాయకులు వేల్పుల కిరణ్ కుమార్, కాసిపేట మండల అధ్యక్షులు రమేష్,ఉపాధ్యాయులు వేణుమాధవ్, గోవింద్,జ్యోతి,రాధిక,ప్రియాంక, ఉష, వరలక్ష్మి, సుగుణ, మహేరున్నిసా బేగం, మమత, తిరుమల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## సమితి సభ్యులకు నియామక పత్రాలు అందించిన మాజీ ఎంపీ

**ఆదిలాబాద్: జూలై 25 సూర్య మేజర్ న్యూస్ :**

రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సలహాదారులకు రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎంపీ సోయం బాపూరావు శుక్రవారం అందజేశారు.జిల్లా కేంద్రంలోని వారి నివాసం లో సమితి సభ్యులు కలువగా వారికి నియామక పత్రాలు అందించి,పలు సూచనలు చేశారు.రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సేద్మకి ఆనంద్ రావు, సలహాదారులగా మెస్రం హన్ను పటేల్ లకు నియామక పాత్రలను అందజేశారు. కార్యక్రమంలో సిడం అర్జు పటేల్, కుంర శ్యామ్ రావు,కుంర జంగు పటేల్, కుంర రాజు పటేల్, కుర్సెంగా తనజీ, సార్ మేడి ఆత్రం పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ దేశాల్లో గొప్పతనాన్ని

# చాటుకునేందుకు బిజెపి ప్రయత్నం

**ఆదిలాబాద్ : జూలై 25సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రపంచ దేశాల ముందు తన గొప్పధనాన్ని చాటుకునేం దుకు టైగర్ జోన్ల పేరుతో జీఓ 49ను తీసుకువచ్చి ఆదివాసీలను అడవుల నుంచి దూరం చేసే ప్రయత్నం చేస్తోందని మాజీ ఎంపి సోయంబాపురావు ఆరోపించారు. ఆదివాసీల ఉద్యమంతో తాత్కాలికంగా జీఓ నిలిపివేసినా... దీనిపై గజిట్ ను తీసుకువచ్చేందుకు కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. ఈ ప్రయత్నాలను విరమించుకోని పక్షంలో ఆదివాసీల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని.. రాజ్ గోండ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. టైగర్ జోన్ల ఆలోచన ఈనాటిది కాదని.. అటవీ సంపదను కార్పొంటే శక్తులకు అంటగట్టేందుకు 2016లోనే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం జీఓ 49కు బీజం ఎనోందన్నారు. నాడు ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎ ఎ కూడా ఇందుకు వంతపాడి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని మండిపడ్డారు. నాడు ఎంపీగా ఉన్న గోడంనం, ఆసిఫాబాద్. ఎమ్మెల్యే కోవలక్ష్మిలు సైతం ఈ పాపంలో భాగస్వాములేనన్నారు. ఇప్పుడు రాజకీయ లబ్ధికోసం బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెసెపైకి నెపం మోపుతున్నాయని పేర్కొన్నారు. స్వలాభం కోసం... పదవులను కాపాడుకునేందుకు రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ ను నమ్మవద్దన్నారు. జీవో 49ను పూర్తిగా రద్దు చేసేంత వరకు రాజ్ గోండ్ సేవా సమితి అధ్వర్యంలో ఉద్యమిస్తామని అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్తామన్నారు. అలాగే జీవో నిలుపుదలకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావులకు ధన్యవాదలు తెలిపారు. ఇదిలా ఉంటే ఆదివాసీలకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలనే సదుద్దేశ్యంతోనే తాను రాజీగోండ్ సేవా సమితిలో చేరానని పేర్కొన్నారు.ఈ నెల 27న జరిగే పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆడివాసీలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ప్రారంభానికి నోచుకోని ఆరోగ్య ఉప కేంద్రం కెరమెరి సూర్య మేజర్ న్యూస్ మండలంలోని పరందోలి గ్రామంలో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు, తెలంగాణ మహారాష్ట్ర వివాదాస్పద గ్రామాలైన 12 గ్రామాలకు వైద్య సేవలు అందించే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది కానీ భవనాన్ని నిర్మించాకగుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో వైద్యశాఖకు భవనాన్ని అప్పగించలేదు, వైద్యం కోసం సదూర ప్రాంతాలకు వెళ్తూ ఇబ్బందులు పడుతున్న పరందోలి ప్రాంత ప్రజలు. అధికారులు స్పందించి సదరు గుత్తేదారులకు బిల్లులు చెల్లించి భవనాన్ని ఉపయోగంలోకి తీసుకొని రోగులకు వైద్య సేవలు అందించాలని అక్కడి గ్రామస్తులు కోరారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆరోగ్య ఉప కేంద్రానికి బిల్లులు చెల్లించి ప్రారంభించేలా కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్. కోరారు.

## విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

**కడెం,జూలై 25, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తప్పక పాటించాలని ఎన్డిఆర్ఎఫ్ టీం కమాండర్ అమర్ ప్రతాప్ సింగ్ సూచించారు. శుక్రవారం కడెం మండలం కన్నాపూర్ గ్రామంలో మండల అధికారులతో కలిసి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటి నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో తీవ్ర గాయాలైన వారిని ఎలా రక్షించాలో ఎన్డిఆర్ఎఫ్ అధికారులు వివరించి అవగాహన కల్పించారు. వివిధ విపత్తులలో తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల ప్రజలకు తప్పక అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డిఆర్ఎఫ్ అధికారులు వినీత్ కుమార్,ప్యారెలల్,నవీన్,సందీప్ ఎమ్మార్వో ప్రభాకర్,ఎంపీడీవో అరుణ,ఎంపీఓ కవిరాజ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

**కాసిపేట, జూలై 25, సూర్య మేజర్ న్యూస్:**

ఎరువుల తనిఖీ కోసం మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ తెలిపారు.మండల స్థాయి బృందంలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి,స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు. తహసిల్దార్ భోజన్న, వ్యవసాయ అధికారి ప్రభాకర్ గురువారం ప్రాథమిక సహకార సంఘంలో ఎరువుల పంపిణీ, స్థాక్ రిజిస్టర్,బిల్స్,ఇతరులను రికార్డులను తనిఖీ చేశారు.స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి స్టాక్ వివరాలు తెలియజేయాలని, రైతులతో మాట్లాడుతూ అవసరం మేరకు ఎరువులు తీసుకోవాలని, ఎరువులు ముఖ్యంగా యూరియా అధికంగా వాడినట్లయితే చీడపీడను ఆశించే అవకాశం ఉందని, ఎరువులను పట్టా పాస్ పుస్తకంలోని విస్తీర్ణం ఆధారంగా అందచేయాలని, డీలర్స్ యూరియా, ఇతర ఎరువులను అధిక ధరలకు అమ్మవద్దని, అమ్మినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.యూరియాను అనాధికార చర్యలకు వినియోగించవద్దని తెలిపారు.